ఒక గుడి కడితే
వెయ్యి మంది బిక్షగాళ్ళు
తయారవుతారు అదే.. ఒక బడి కడితే
వెయ్యి మంది మేధావులు
తయారవుతారు
- డా. బాబాసాహెబ్ అంబేద్కర్


Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 324 | శుక్రవారం 12 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశాభివృద్ధి

- కేంద్ర, రాష్ట్రాల సమిష్టి కృషే కీలకం
- రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం మార్గదర్శకంగా ఉండాలి :
- నిటి ఆయోగ్ 11వ పాలక మండలి భేటీలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, చర్చలు, ఇచ్చిపుచ్చుకోవడం మార్గదర్శకంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలు కల్పించే ఒక సహకార వేదికగా నిటి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని తెలిపారు. గురువారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రధాని అధ్యక్షతన

- మిగతా 2లో..



## ఓట్ చోరీ నుంచి సీట్ చోరీకి బీజేపీ

- విద్యా వ్యవస్థలో లోపాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు
- ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా.. పట్టించుకోని కేంద్రం
: ఏఐసీసీ సమావేశ నిర్ణయాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

దేశ సమస్యలు, విద్యావ్యవస్థలో లోపాలపై రానున్న రెండు, మూడు నెలలపాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు ప్రధాని మోడీ వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. మోడీ సర్కారు పాలనలో ప్రజలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని ఆరోపించారు. గురువారం

- మిగతా 2లో..






## నేడు సుప్రీంకోర్టులో మీనాక్షి నటరాజన్ కేసు విచారణ

2లో

## తెలంగాణ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపండి!


- ప్రధాని మోదీతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక విజ్ఞప్తులు.
- తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి: ప్రధాని వద్ద సీఎం డిమాండ్
- మెట్రో ఫేజ్-2కు రూ.38,595 కోట్లు.. మోదీని కలిసిన రేవంత్
- ఆర్ఆర్ఆర్, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- గోదావరి జలాలపై ఏపీ-తెలంగాణ చర్చలకు కేంద్రం చొరవ చూపాలి
- ఢిల్లీ వేదికగా తెలంగాణ అభివృద్ధి అజెండా వినిపించిన రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

తెలంగాణ అభివృద్ధికి అత్యంత కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు తక్షణ అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్ ఆర్ఆర్ఆర్, వరంగల్ ఎయిర్‌పోర్ట్, ఐఐఎం ఏర్పాటు, గోదావరి జలాల వినియోగం, విభజన హామీలు తదితర అంశాలపై సీఎం సమగ్ర నివేదిక సమర్పించారు. మెట్రో ఫేజ్-2కు రూ.38,595 కోట్ల ప్రతిపాదన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణలో భాగంగా 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మేర పనులు చేపట్టేందుకు రూ.38,595 కోట్ల అంచనాతో ప్రణాళిక సిద్ధం చేసినట్లు సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఆమోదించాలని కోరారు. ఆర్ఆర్ఆర్‌కు వెంటనే ఆమోదం ఇవ్వాలి రీజినల్

- మిగతా 2లో..



## స్టీల్‌ప్లాంట్‌లో మరో ప్రమాదం

- ల్యాడిల్ కు రంధ్రం పడి ద్రవ ఉక్కు నేలపాలు
- కార్మికులు లేకపోవడంతో తప్పిన పెనుప్రమాదం

విశాఖపట్నం - సూర్య వాస్తవం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మరో ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో ఎస్ఎంఎస్-1లోని టిపి బే విభాగంలో ల్యాడిల్ అడుగు భాగంలో రంధ్రం ఏర్పడి ద్రవ ఉక్కు నేలపాలైంది. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. రంధ్రం పడిన విషయాన్ని గుర్తించిన అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు. స్టీల్‌ప్లాంట్‌లో ఇటీవల చోటుచేసుకుం టున్న వరుస ప్రమాదాలు కార్మికులను

- మిగతా 2లో..




## సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

- రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి
- బెంగళూరు మెట్రో, రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రధానంగా చర్చ
- గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్న శివకుమార్

2లో

## నీతి ఆయోగ్ భేటీలో 'స్వర్ణాంధ్ర ఏ2047' విజన్..

- నీతి ఆయోగ్ సమావేశంలో 'స్వర్ణాంధ్ర ఏ2047' విజన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- మానవ వనరుల ఆధారిత అభివృద్ధి, టెక్నాలజీ పాలనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడి
- గత రెండేళ్లలో రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించామని స్పష్టం
- ప్రోత్సాహకాల పోటీ కాకుండా సుస్థిర అభివృద్ధిపై రాష్ట్రాలు దృష్టి పెట్టాలని పిలుపు
- రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గుదలపై జాతీయ స్థాయిలో దృష్టి సారించాలని విజ్ఞప్తి




న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఢిల్లీ వేదికగా జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రణాళికను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ 'వికసిత భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' విజన్‌ను ఆయన సభ్యుల ముందుంచారు. ఈ విజన్ ద్వారా రాష్ట్రాన్ని సంపన్న, సమ్మిళిత, ప్రపంచ పోటీతత్వ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మానవ వనరుల ఆధారిత అభివృద్ధి నమూనాను అమలు చేస్తామని చంద్రబాబు వివరించారు. దీని ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన, భారీ ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, జల, ఇంధన భద్రత కల్పించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. వ్యవసాయ-టెక్, లాజిస్టిక్స్, డీప్-టెక్ వంటి రంగాలను అనుసంధానిస్తూ అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణలు, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు, 'అవేర్' వంటి ముందస్తు అంచనా సాధనాలను వినియోగిస్తున్నామని, ఇవి మెరుగైన పౌర సేవలకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలనా సంస్కరణలు, పారదర్శక విధానాలు, వ్యాపార అనుకూల వాతావరణం కారణంగా గత రెండేళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌కు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




## దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి..

- బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్
- రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
- ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
- లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య

3లో

# స్టీల్‌ప్లాంట్‌లో మరో ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)
తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. వాస్తవానికి సోమవారం నుంచి ఇప్పటి వరకూ నాలుగు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సోమవారం మధ్యాహ్నం ప్లాంట్‌లో ఓ ప్రమాదం చోటు చేసుకోగా ద్రవ ఉక్కు నేలపాలైంది. ఆ కొద్దిసేపటికే ఎస్‌ఎంఎస్-1 విభాగంలో జరిగిన భారీ విస్ఫోటనంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం, గురువారం వరుసగా ల్యాడిళ్ల నుంచి ద్రవ ఉక్కు లీకై నేలపాలైన ఘటనలు భద్రతా ప్రమాణాలపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్లాంట్‌లోని పేలుడు ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్లాంట్‌లోని అన్ని స్టీల్ మెల్టింగ్ షాపులు, ల్యాడిళ్లు, క్రేన్లు, గ్యాస్ వ్యవస్థలు, రిఫ్రాక్టరీ పరికరాలు, ఇతర కీలక యంత్రాంగాలపై అత్యవసర భద్రతా ఆడిట్ నిర్వహించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల జరిగిన ఘోర ప్రమాదం, ఆ తర్వాత చోటుచేసుకున్న లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

# నేడు సుప్రీంకోర్టులో మీనాక్షీ నటరాజన్ కేసు విచారణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

రాజ్యసభకు పోటీ చేసేందుకు తాను వేసిన నామినేషన్‌ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షీ నటరాజన్ వేసిన పిటిషన్‌ను ఆమోదించిన సుప్రీం కోర్టు, ఆమె వాదనలు వినడానికి అంగీకరించింది. శుక్రవారం ఈ కేసును విచారిస్తామని తెలిపింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద క్రిమినల్ కేసు వివరాలను వెల్లడించకుండా అసంపూర్తి అఫిడ విట్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి నామి నేషన్ ను తిరస్కరించడం తప్పుడు నిర్ణయమని సీని యర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.

# సీఎంగా బాధ్యతల తర్వాత తొలిసారి.. ప్రధాని మోదీతో డీకే శివకుమార్ భేటీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీకే శివకుమార్ తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గురువారం ఢిల్లీలో ఈ భేటీ జరిగింది. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానిని కోరారు. జూన్ 3న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్, తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం నీతి ఆయోగ్ సమావేశాలను బహిష్కరించగా, అందుకు భిన్నంగా శివకుమార్ ఈ సమావేశానికి హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంతో సమన్వయంతో పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలను ఆయన ఈ సందర్భంగా ఇచ్చారు.

ప్రధానితో భేటీకి ముందు శివకుమార్ కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్లు, పెరిఫెరల్ రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కోరారు. బెంగళూరు మెట్రో ఫేజ్-2 సవరించిన అంచనాలకు, అలాగే ఫేజ్-3 ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు బెంగళూరు నుంచి మైసూరు, తుమకూరు, కోలార్ నగరాలను అనుసంధానిస్తూ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రధాని మోదీతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా సాగాయని శివకుమార్ వెల్లడించారు. రాష్ట్ర సంక్షేమం, ప్రగతి కోసం కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని గతంలో ప్రధాని ఇచ్చిన హామీని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# నీతి ఆయోగ్ భేటీలో 'స్వర్ణాంధ్ర @ 2047' విజన్..

(మొదటిపేజీ తరువాయి)
సభకు తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక వృద్ధికి మార్గం సుగమమైందని అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రాల మధ్య పెట్టుబడుల ఆకర్షణ కోసం అనారోగ్యకరమైన పోటీ తగదని హితవు పలికారు. కేవలం ప్రోత్సాహకాలపై ఆధారపడకుండా మౌలిక సదుపాయాల బలోపేతం, విధాన స్థిరత్వం, అనుమతుల వేగవంతం వంటి సుస్థిర అభివృద్ధి మార్గాలపై దృష్టి సారించాలని రాష్ట్రాలకు సూచించారు. సమ్మిళిత అభివృద్ధి తమ ప్రభుత్వ అజెండా అని పునరుద్ఘాటించిన చంద్రబాబు, ప్రతి కుటుంబానికి ఇల్లు, పారిశుద్ధ్యం, కుళాయి నీరు, స్వచ్ఛమైన వంట ఇంధనం, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, ప్రత్యక్ష నగదు బదిలీ వంటి ఏడు ప్రాథమిక అవసరాలను అందిస్తామని తెలిపారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మందికి అండగా నిలిచేందుకు ఉద్దేశించిన వినూత్న 'పీ4-ఎంబీకే 10-20' కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఆరోగ్య రంగంలో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా నివారణ వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని, ఏఐ ఆధారిత విద్యతో భవిష్యత్ అవసరాలకు యువతను తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువగా ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, జనాభా సుస్థిరతపై జాతీయ స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. భవిష్యత్తులో శ్రామిక శక్తి కొరత, వృద్ధాప్య సంబంధిత సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్ర జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. సహకార సమాఖ్య స్ఫూర్తికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని, 'వికసిత భారత్ 2047' అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)
నితి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి, ఎన్.చంద్రబాబు నాయుడుతో పాటు అన్ని రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా కేంద్రమంత్రులు, నితి ఆయోగ్ వైస్ చైర్మెన్, సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) పాల్గొన్నారు. '2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం అందరికీ సమ్మిళిత అభివృద్ధి ఫలాలు'ను ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఎంపిక చేశారు.

?దేశంలో ప్రతి ఒక్కరికీ నిర్దిష్ట, గణనీయమైన ఫలితాలను అందించడానికి అవలంభించాల్సిన విధానంపై పాలక మండలి సమావేశంలో చర్చించారు. అలాగే సమ్మిళిత మానవాభివృద్ధి ప్రాథమిక ప్రణాళిక పైనా చర్చలు జరిపారు. '

'1. మూలాధార మానవ పెట్టుబడి, రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సన్నద్ధంగా ఉండే నైపుణ్యాలు. 2. ఉత్పాదక ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికత్వం, వికేంద్రీకరించిన అభివృద్ధి. 3. ఆరోగ్యం, పోషణ, సంక్షేమం. 4. అందరికీ సమాన అవకాశాలు, ఆత్మగౌరవం" వంటి నాలుగు ముఖ్యాంశాల ఆధారంగా చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామికత్వాన్ని, నైపుణ్యాల సాధనను ప్రోత్సహించడంతో పాటు దీర్ఘకాలం పాటు మనుగడలో ఉండే ఉద్యోగావకాశాలను కల్పించడానికి ఏయే చర్యలు తీసుకోవాలన్నదాని గురించి కూడా చర్చించారు. పాలన, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), భాగస్వామ్యాలు, డేటా ఆధారిత వ్యవస్థలు సహా ప్రధాన సహాయకారి అంశాలను వినియోగించుకుంటూ ఒక కార్యాచరణ నమూనాను రూపొందించడంపై దృష్టి సారించారు. సమ్మిళిత మానవ అభివృద్ధిపై జాతీయ దృష్టికోణానికి, రాష్ట్రాల దృష్టికోణాలకు మధ్య పొందికను సమకూర్చడంపై చర్చలు జరిపారు. ఫలితంగా సమాన, దీర్ఘకాలిక అభివృద్ధి దిశగా ఏకీకృత, సహకార ప్రధాన విధానాన్ని అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని చర్చల్లో వివరించారు.

నితి ఆయోగ్ పాలక మండలి 2025 డిసెంబరు 26 నుంచి 28 మధ్య నిర్వహించిన ముఖ్య కార్యదర్శుల 5వ జాతీయ సమావేశం సిఫారసులు "1. బాల్యంలో ముందస్తు విద్యాబోధన: పునాదిని వేయడం. 2. పాఠశాల విద్యాబోధన: మూలాధారంగా నిలిచే నిర్మాణం. 3. నైపుణ్యాలను నేర్పించడం: భవిష్యత్తు అవసరాల కోసం సన్నద్ధులై ఉండే శ్రమ శక్తి. 4. ఉన్నత విద్యాబోధన: జ్ఞానాధారిత ఆర్థికవ్యవస్థను ఏర్పాటు చేయడం. 5. క్రీడలు, పాఠ్యాంశేతర కార్యకలాపాలు: తరగతి గదులకు ఆవల సన్నాహక చర్యలు"పై కూడా ఈ సమావేశంలో చర్చించారు.

**సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో దేశ అభివృద్ధి : మోదీ**

ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడు తూ.. అభివృద్ధి చెందిన దేశం అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్రాల సమిష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితి, అస్థిరతతో కూడిన కాలం గుండా వెళు తున్నప్పటికీ.. భారత్ ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో తన వృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనం కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేం దుకు భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసిందని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందాలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తున్నాయని తెలిపారు. దేశ జనాభా డివిడెండ్‌ను దేశం కోల్పోలేని ఒక చారిత్రాత్మక అవకాశంగా ప్రధాని మోడీ అభివర్ణించారు.

నాణ్య మైన విద్య, డిమాండ్‌కు అనుగుణమైన నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలతో యువత కోసం సరైన వ్యవస్థను సృష్టించాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ దార్శనికతకు మహిళా నేతృత్వంలోని అభివృద్ధి ఒక మూలస్తంభమని గుర్తించారు. వ్యవసాయం, స్టార్టప్‌ల నుంచి సైన్స్, ఆవిష్కరణల వరకు నారీ శక్తి వివిధ రంగాలలో తన వంతు కృషి చేస్తోందని చెప్పారు.

# ఓట్ చోరీ నుంచి సీట్ చోరీకి బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)
నాడిక్కడ ఇందిరా భవన్‌లో అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత ఏఐసీసీ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెసి వేణుగోపాల్ వివరాలను వెల్లడించారు. దేశవ్యాప్త ఆందోళనలు, ప్రచారాలకు సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లో పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని విమర్శించారు. కోర్టు నోటీసు ఆధారంగా చేసుకుని ఎఫ్‌ఐఆర్ లేకపోయినా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జార్ఖండ్‌లో బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగ్గా నింపకపోయినా ఆ నామినేషన్ అంగీకరించారని గుర్తు చేశారు.

**దయనీయ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం**

దేశంలో ప్రజాస్వామ్యం దయనీయ పరిస్థితుల్లో ఉందని ఆయన అన్నారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ గురించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే కార్యాలయం లోపలికి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని అన్నారు. ఇతర పార్టీల్లో గెలిచిన ఎంపీలను బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ఇప్పుడు సీటు చోరీకి పాల్పడుతోందని ఆక్షేపించారు. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఆర్థిక సంక్షోభం అంశాలపై మాట్లాడామని కెసి వేణుగోపాల్ తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోతుందని చెప్పుకొచ్చారు. దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉందని తెలిపారు. పేపర్ లీకుల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా ప్రభావితం అయ్యారని చెప్పారు. నీట్ పరీక్ష లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి కనీసం నైతిక బాధ్యత కూడా వహించడం లేదని ఆగ్రహించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీక్ అంశాలు దేశంలో ఇప్పుడు ఉన్న ప్రధాన సమస్యలని ప్రస్తావించారు. రానున్న రెండు, మూడు నెలల్లో విద్యావ్యవస్థలో లోపాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని కెసి వేణుగోపాల్ వివరించారు. ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతోందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల మన రైతాంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఆందోళనల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. మధ్యప్రదేశ్ హోంమంత్రి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కూర్చుని మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించాలని ఆదేశాలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపండి!

(మొదటిపేజీ తరువాయి)
రింగ్ రోడ్ ఉత్తర భాగంలో 90 శాతానికి పైగా భూసేకరణ పూర్తైందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూసేకరణ కోసం ఎన్‌హెచ్‌ఏఐకి రూ.626 కోట్లు విడుదల చేసిందని సీఎం గుర్తుచేశారు. ఉత్తర, దక్షిణ కారిడార్లకు ఒకేసారి ఆమోదం ఇచ్చి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

**హైదరాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌వే ప్రతిపాదన**

సముద్రతీరం లేని తెలంగాణకు ఎగుమతుల పరంగా ప్రయోజనం చేకూర్చేలా హైదరాబాద్--అమరావతి--మచిలీపట్నం పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేను ఆమోదించాలని కోరారు. 12 లేన్లతో నిర్మించనున్న ఈ రహదారి ద్వారా ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు భారీ ఊతం లభిస్తుందని వివరించారు. గోదావరి జలాలపై కేంద్రం చొరవ చూపాలి.

గోదావరి జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించాలని సీఎం కోరారు. తెలంగాణ సాగు, తాగునీటి అవసరాల కోసం గోదావరి జలాలు కీలకమని ప్రధానికి వివరించారు.

**వరంగల్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్‌లో ఐఐఎం**

వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అవసరమైన భూమిని ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అప్పగించామని, పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మక ఐఐఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఇందుకు 200 ఎకరాల భూమి కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**కేంద్ర మంత్రితోనూ సమావేశం**

ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు.

మెట్రో ఫేజ్-2, మూసీ నది ప్రక్షాళన, పట్టణాభివృద్ధి నిధుల అంశాలపై చర్చించారు.

రాష్ట్ర అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# ఏపీ రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం..

- కూటమి ఖాతాలోకి మరో నలుగురు ఎంపీలు
- ప్రత్యర్థి పార్టీల నుంచి రాని నామినేషన్లు
- టీడీపీ తరపున విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ గెలుపు
- జనసేన నుంచి లింగమనేని రమేశ్ జయకేతనం



అమరావతి– సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ కోటాలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవం అయింది. కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుంచి ముగ్గురు, జనసేన పార్టీ నుంచి ఒకరిని ఆయా పార్టీల అధిష్ఠానాలు బరిలోకి దించాయి. టీడీపీ అభ్యర్థులుగా చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ నామినేషన్లు దాఖలు చేయగా, జనసేన తరఫున లింగమనేని రమేశ్ నామినేషన్ వేశారు. ప్రత్యర్థి పార్టీల నుంచి ఎలాంటి నామినేషన్లు రాకపోగా, ఉపసంహరణ గడువు కూడా ఇవాళ్టితో ముగియడంతో ఈ నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ధృవీకరించారు.

# దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి..

- బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్
- రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
- ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
- లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య

అమరావతి– సూర్య వాస్తవం

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నించారు. తాము ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక అర్థం పర్థం లేని అంశాలను తెరపైకి తెచ్చి బీజేపీ తన సంస్కారాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన 12 వైఫల్యాలపై చర్చకు రావాలని, పుండు మీద కారం చల్లే చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. “రైళ్లు, రహదారులు అని గొప్పలు చెప్పడం కాదు, నిత్యావసరాల ధరలు 300 శాతం ఎందుకు పెరిగాయో చెప్పాలి. అతిపెద్ద స్టార్టప్ దేశమని చెప్పుకోవడం కాదు, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలి. డీబీటీల గురించి కాదు, దేశవ్యాప్తంగా 28 సార్లు జరిగిన పేపర్ లీకుల గురించి మాట్లాడాలి. మహిళా సాధికారిత అని సమర్థించుకోవడం కాదు, ఏటా జరుగుతున్న 5 లక్షల అఘాయిత్యాలపై జవాబివ్వాలి” అని ఆమె నిలదీశారు.

అంతేకాకుండా, దేశ ఆర్థిక పరిస్థితిపైనా షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. “తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం ఇవ్వాలి. దేశీయ ఆర్థిక వృద్ధి మెరుగ్గా ఉంటే, డాలర్‌తో రూపాయి విలువ రెండింతలు ఎందుకు పతనమైంది? పీఎం కిసాన్ నిధులతో రైతులను ఆదుకుంటే, ఏటా 12 వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?” అని ఆమె ప్రశ్నించారు. విభజన రాజకీయాల గురించి బీజేపీ మాట్లాడటం ‘దెయ్యాలు వేదాలు వల్లించినట్టు’ ఉందని షర్మిల ఎద్దేవా చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేది ఎవరో దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకుని, ఓట్లు, సీట్ల చోరీకి పాల్పడుతున్నంత కాలం బీజేపీకి ప్రజాభిమానం లభించదని, వారికి దక్కేవి దొంగ సర్టిఫికెట్లు మాత్రమేనని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ అంకితభావంతో ఉందని, ప్రజా ఉద్యమ గొంతుక తమదేనని షర్మిల స్పష్టం చేశారు.

# ద్రవ్యోల్బణం అంటే ఇష్టం : ట్రంప్



**వాషింగ్టన్ – సూర్య వాస్తవం** : వినియోగ ధరల పెరుగుదలపై వ్యక్తమవుతున్న ఆందోళ నలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేలికగా తీసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో నమోదైన ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఈ ఏడాది మేలో 4.2 శాతం పెరుగుదల కన్పి స్తోందని కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2023 తర్వాత ద్రవ్యోల్బణం ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటిసారి. దీనిపై ట్రంప్ మాట్లాడుతూ తాను ద్రవ్యోల్బణాన్ని ఇష్టపడతానని చెప్పా రు. ఇరాన్ నుంచి రహస్యంగా లక్షలాది బ్యారల్స్ చమురును తొలగిస్తున్నామని తెలిపారు. దీంతో గ్యాస్ ధరలు అదుపులో ఉంటాయని అన్నారు. యుద్ధం ముగిసిపోతే ద్రవ్యోల్బణం దానంతట అదే తగ్గుతుందని భరోసా ఇచ్చారు. ‘నేను ద్రవ్యోల్బణాన్ని ఇష్టపడతాను. అంకెలు చాలా గొప్పగా ఉంటాయి. నేను నిజంగా దేనిని ఇష్టపడతానో మీకు తెలుసా? నేను ద్రవ్యోల్బణాన్ని ఇష్టపడతాను. ఎందుకో తెలుసా? ఎందుకంటే యుద్ధం ముగిసిన వెంటనే...మీకు తెలుసు. నేను ఇప్పుడే చెప్పగలను. అది మీకు తెలియదు...ద్రవ్యోల్బణం తగ్గిపోతుంది’ అని చెప్పుకొచ్చారు. ‘మనం లక్షల బ్యారల్స్ చమురును హార్ముజ్ మీదుగా రహస్యంగా తరలిస్తున్నామన్న విషయం మీకు తెలుసా ఎవరికీ తెలియదు. ఎవరికి తెలియదో తెలుసా? ఇప్పటి వరకూ ఇరాన్‌కే తెలియదు’ అని ట్రంప్ అన్నారు. మేలో తాను ఇచ్చిన ఆదేశాల మేరకు రహస్య మిషన్ ద్వారా వంద మిలియన్ బ్యారల్స్‌కు పైగా చమురును హార్ముజ్ మీదుగా రవాణా చేయడంలో అమెరికా సైన్యం సాయపడిందని చెప్పారు.

# భగ్గుమన్న ఉత్తర ఐర్లాండ్

- జల ఫిరంగులను ప్రయోగించిన పోలీసులు

**డెర్రీ– సూర్య వాస్తవం** : ఉత్తర ఐర్లాండ్ భగ్గు మంటోంది. వలస వాద వ్యతిరేక నిరసనలు రెండో రాత్రి కూడా కొన సాగుతుండగా, ఆందోళన కారులపై పోలీసులు జల ఫిరంగులను ఉపయోగిం చారు. బెల్ఫాస్ట్‌కు ఉత్తరాన ఎనిమిది మైళ్ల దూరంలో ఉన్న న్యూటౌన్‌అబ్బే సమీపంలోని శాండీనోస్ రౌండ్‌అబౌట్ వద్ద నిరసన చేస్తున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు లాఠీలు ఝుళిపిం చారు.డెర్రీ , కోలరైన్‌లో కూడా ఉద్రిక్తత నెలకొంది. ఉత్తర బెల్ఫాస్ట్‌లో జరిగిన కత్తి దాడిలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన తర్వాత, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని అల్లర్లు జరిగాయి. కత్తిపోటు బాధితుడైన స్టీఫెన్ ఓగిల్వీ కుటుంబం.. ఈ హింసాత్మక నిరసనలను ఖండించింది . తప్పుడు ప్రచారానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేసింది. “సోషల్ మీడియాలో చాలా తప్పుడు సమాచారం ప్రచారం అవుతుండ టాన్ని మేం చూశాం. గాయాలైన బాధితుని పరిస్థితి నిలకడగా ఉందని వివరించారు. శాంతియుత నిరసన మాత్రమే సరైన మార్గమని మేము స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాము.” అని కుటుంబసభ్యులు తెలిపారు.

# క్యూనెట్ కొత్త ‘అవతారం’.. ‘ఇగ్నైట్’ గుట్టురట్టు

- రూ. 5,000 కోట్ల దోపిడీకి చెక్ పెట్టిన హైదరాబాద్ సిటీ పోలీసులు
- నాలుగు రాష్ట్రాల్లో ముమ్మర దాడులు
- ఆరుగురు నిందితుల అరెస్ట్
- కంపెనీ పెట్టిన 18 రోజులకే ఆట కట్టించిన పోలీసులు



హైదరాబాద్ – సూర్య వాస్తవం

డైరెక్ట్ సెల్లింగ్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ముసుగులో ఐదు వేల కోట్ల దోపిడీకి ప్లాన్ వేసిన గొలుసుకట్టు ముఠా పన్నాగాన్ని హైదరాబాద్ సిటీ పోలీసులు భగ్నం చేశారు. నాలుగు రాష్ట్రాల్లో ముమ్మర దాడులు నిర్వహించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో గురువారం విలేకరుల సమావేశంలో నగర సీపీ వీసీ సజ్జనార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ‘గతంలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిషేధిత ‘క్యూనెట్’ సంస్థ.. కొత్తగా ‘ఇగ్నైట్’ పేరుతో అవతారమెత్తి దందాకు తెరలేపింది. ఈ ముఠా గుట్టును పసిగట్టిన హైదరాబాద్ సిటీ పోలీసులు ఆర్థిక నేరాల విభాగం చాకచక్యంగా వ్యవహరించింది. ఈ నయా సంస్థ ఏర్పాటైన 18 రోజుల్లోనే దాడి చేసి, దేశవ్యాప్తంగా జరగబోయే దాదాపు రూ. 5,000 కోట్ల భారీ మోసాన్ని మొగ్గలోనే తుంచేసింది. కేరళ, వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల్లో విస్తరించిన ఈ ముఠా వేర్వేరు మార్గాల్లో ముగ్గురు బాధితులను నమ్మించి రూ. 1.87 లక్షలు కాజేసిన ఘటనపై జూన్ 5, 6 తేదీల మధ్య పోలీసులకు ఫిర్యాదులు అందాయి. బాధితులు ఒక్కొక్కరు రూ. 61,639 నుంచి రూ. 63,899 వరకు చెల్లించి మోసపోయారు. వీరిని బుట్టలో వేసుకోవడానికి నిర్వాహకులు వేర్వేరు మార్గాలను ఎంచుకున్నారు. ఒకరిని ఆఫ్రికాకు చెందిన వాట్సప్ నెంబర్ ద్వారా సంప్రదించగా, మరొకరిని ఆన్‌లైన్ జూమ్ ప్రెజెంటేషన్ ద్వారా, ఇంకొకరిని పంజాగుట్టలోని హైదరాబాద్ సెంట్రల్ మాల్‌లో ముఖాముఖిగా కలిసి నమ్మించారు. ఈ ముగ్గురు బాధితులకూ వేర్వేరు మార్గాల్లో ఎర వేసినప్పటికీ డబ్బు లను మాత్రం ఒకే బ్యాంకు ఖాతాలో జమ చేయించుకున్నారు. కోల్‌క తాలోని భవానీపూర్ శాఖకు చెందిన ‘పారస్‌నాథ్ మెర్కంటైల్ ప్రయివేటు లిమిటెడ్’ ఖాతాకు ఈ సొమ్ము చేరింది. ఈ మూడు ఘటనలపై వేర్వేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదైన ప్పటికీ, గతంలో నిషేధానికి గురైన ‘క్యూనెట్’ సంస్థ కొత్త రూపంలో మళ్లీ రంగంలోకి దిగిందని గుర్తించిన దర్యాప్తు అధికారులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఈ కేసును సీసీఎస్ ఆర్థిక నేరాల విభా గానికి బదిలీ చేశారు. సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**25 ఏండ్లుగా రంగులు మారుస్తూ..**

ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ హాంగ్‌కాంగ్ కేంద్రంగా ఉంటూ, 25 ఏండ్లుగా పేర్లు మారుస్తూ అమాయకులను దోచుకుంటోందని దర్యాప్తులో తేలింది. గోల్డ్‌క్వెస్ట్ (1998–2005) ఏర్పాటు చేసి చెన్నయ్ కేంద్రంగా ప్రారంభమై లక్షలాది మందిని ముంచేసింది. 10కి పైగా దేశాలు దీనిని నిషేధించాయి. అనంతరం క్వెస్ట్‌నెట్ (2005–2012) పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేయగా 50 వేలకు పైగా ఫిర్యాదులతో దేశాన్ని కుదిపే సింది. అనంతరం క్యూనెట్ / విహాన్ (2012–2026)పై ముంబయి, హైదరాబాద్, చెన్నయ్, బెంగళూర్, పూణె తదిరత నగరాల్లో ఈఓడబ్ల్యూ కేసులతోపాటు ఈడీ రంగంలోకి దిగి ఆస్తులు జప్తు చేసింది. ఇగ్నైట్ (ప్రస్తుత రూపం) గత సంస్థలపై పోలీసుల నిఘా పెరగడంతో మే 18, 2026 న చండీఘడ్ లో ‘ఇండీ కనెక్ట్ వెంచర్స్ ప్రయివేటు లిమిటెడ్’ పేరుతో కొత్త అవతారం ఎత్తింది. ఒకే తరహా నెట్‌వర్క్ మోసానికి సంబంధించి హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌లోని మూడు పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోద య్యాయి. బాధితులను వలలో వేసుకోవడానికి నిందితులు వేర్వేరు పద్ధతులను ఉపయోగించినప్పటికీ, చివరికి ఇదంతా ఒకే ముఠా చేసిన మోసమని పోలీసులు గుర్తించారు.

ఢిల్లీకి చెందిన ఒనియల్ గుప్తా, నోయిడాకు చెందిన ఒనియల్ గుప్తా, ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహరుకు చెందిన ప్రియాన్షు, పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు చెందిన ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేశారు. నిందితులు అత్యంత పథకం ప్రకారం ఏడు దశల్లో ఈ నిధులను భారత్ నుంచి హాంగ్ కాంగ్‌కు మళ్లించినట్టు మనీ ట్రయిల్ ద్వారా నిర్ధారణ అయింది. గోల్డ్‌క్వెస్ట్ నుంచి నేటి ఇగ్నైట్ వరకు, ఈ నెట్‌వర్క్ మారినా నాలుగు రూపాల వెనుక ఉన్న అసలు సూత్రధారుల లింకులను క్షుణ్ణంగా దర్యాప్తు చేయనున్నామని సీపీ తెలిపారు. భారతదేశంలో కొనసాగుతున్న అన్ని రకాల డైరెక్ట్ సెల్లింగ్, నెట్‌వర్క్ మార్కెటింగ్, ఎంఎల్ఎమ్ సంస్థల నిర్వాహకులు మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ల కు పాల్పడితే చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ శ్రీనివాస్, డీసీపీ చైతన్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వారు గృహిణులు మాత్రమే కాదు.. జాతి నిర్మాతలు

- మహిళల సేవలకు వేతనం
- రూ. 30 వేల కంటే ఎక్కువే ఇవ్వొచ్చు: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ– సూర్య వాస్తవం** : కుటుంబాన్ని నడిపే మహిళలు కేవలం గృహిణులు మాత్రమే కాదని.. ఈ దేశాన్ని నడిపించే జాతి నిర్మాతలని సుప్రీంకోర్టు అభివర్ణించింది. ఆమె కేవలం ఇంటి పనులు మాత్రమే చేయడం లేదనీ, భావి తరాలను తీర్చిదిద్దుతూ, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంది. ఓ ప్రమాద కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. “గృహిణి అంటే ఇంటిపెద్దపై ఆధారపడే వ్యక్తిగా పరిగణించడం విడ్డూరంగా అనిపిస్తోంది. వాస్తవానికి ఓ కుటుంబమంతా నిత్యం ఆమెపైనే ఆధారపడుతోంది. కానీ, ఆమె విలువకు తగిన గుర్తింపు లభించడం లేదు. వివిధ రంగాల్లో మహిళలు విజయం సాధిస్తున్నప్పటికీ.. ఇంటి పనుల విషయంలో ఆమెను ఇప్పటికీ తక్కువగానే అంచనా వేస్తున్నాం. ఆమె లేకపోతే ఇంట్లో ఎన్నో పనులు ఆగిపోతాయి. ఆమె చేసే పని వెలకట్టలేనిది. ఆ సేవలను ఆర్థికంగా లెక్క కడితే.. నెలకు కనీసం రూ.30వేల కంటే ఎక్కువే అవుతుంది” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.జీతం లేకుండా మహిళలు చేసే ఇంటి పనులు.. దేశ జీడీపీలో 15–17 శాతం వాటాకు సమానమనే అంచనాలున్నాయి. అయినప్పటికీ ఆమెకు మనం ఎలాంటి వేతనం చెల్లించడం లేదు సరికదా.. వారికి సరైన గుర్తింపు కూడా లభించడం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా వివాహ వ్యవస్థలో అనాదిగా వస్తోన్న ఆచారాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. “పెళ్లంటే పనుల కోసం ఓ మనిషిని నియమించుకోవడం కాదు. ఇంటి పనుల బాధ్యత ఆడవాళ్లదే అనే అభిప్రాయం చాలా మందిలో ఉంటోంది. కానీ, ఇందులో దంపతులిద్దరికి సమాన బాధ్యత ఉంటుంది. వివాహం జరిగిందన్న కారణంతో ఓ మహిళ తన కలలను, లక్ష్యాలను త్యాగం చేయాల్సిన అవసరం లేదు. పెళ్లి అంటే.. మహిళ గుర్తింపునకు ముగింపు కాదు” అని ధర్మాసనం అభిప్రాయపడింది.పంజాబ్‌కు చెందిన ఓ మహిళ 2001లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో పరిహారం కోరుతూ ఆమె భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఆ సమయంలో ఆమె కుటుంబానికి రూ.2.42లక్షల పరిహారం ఇవ్వాలని ట్రైబ్యునల్ ఆదేశించింది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన బాధిత కుటుంబం పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించింది. అనంతరం ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరింది.




# బదిలీ పై వెళ్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సత్కారం





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం 14వ బెటాలియన్ లోని రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ సివిల్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా కన్వర్షన్( బదిలీ ) పై అనంతపురం జిల్లా కి వెళుతున్న 05 మంది ఆర్ ఎస్ ఐ లు కృష్ణమూర్తి, బోయ మల్లేష్, వీరన్న, కె కృష్ణమూర్తి, నారాయణ లను కమాండెంట్ ప్రభు కుమార్ ఘనంగా సత్కారం చేసి రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా వారు బెటాలియన్ లో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, డిఎస్పీ మహబూబ్ బాషా, ఆర్ ఐ నాగేంద్ర, రామారావు బి డబ్ల్యు ఓ ఆఫీసర్ శ్రీధర్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెద్దయ్య, ట్రెజరర్ మాదన్న పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో పశువుల దొంగల ముఠా గుట్టురట్టు!!

- ఇద్దరు నిందితుల అరెస్ట్, వాహనాలు, నగదు స్వాధీనం!!
- రూరల్ సీఐ.వెంకటరమణ



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను డి. హీరేహల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి దొంగిలించిన ఒక బొలెరో పికప్ వాహనం, ఒక హోండా షైన్ మోటార్ సైకిల్, నలభై వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

**ఆవు దొంగతనం కేసులో దర్యాప్తు**

రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, డి.హీరేహల్ సబ్ ఇన్‌స్పెక్టర్ గురుప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... డి. హీరేహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆవు దొంగతనం కేసులో నిందితుల కదలికలపై పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో ఉదయం ఏడున్నర గంటల సమయంలో డి. హీరేహల్ పోలీసులు, గ్రామ పంచాయతీ సభ్యులతో కలిసి డి. హీరేహల్ గ్రామ శివారు వంక వద్ద తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా బొలెరో వాహనంలో మోటార్ సైకిల్‌ను ఎక్కించుకుంటున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూడగానే పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని విచారించారు.

**నిందితుల వివరాలు**

-భీమేష్ (26), తండ్రి: సన్న సిద్ధప్ప, నివాసం: వెంకటేశ్వర నగర్, సిందనూరు టౌన్, రాయచూర్ జిల్లా, కర్ణాటక.

-సురేష్ అలియాస్ సూరి (23), తండ్రి: సన్న శ్యామన్న, నివాసం: ఇందిరా నగర్, సిందనూరు, రాయచూర్ జిల్లా, కర్ణాటక.

**విచారణలో వెల్లడైన నేరాల చరిత్ర**

– పోలీసుల విచారణలో నిందితులు తాము చేసిన వరుస దొంగతనాలను అంగీకరించారు. నిందితులు మరో నలుగురు సహచరులతో కలిసి ముఠాగా ఏర్పడి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిపై గతంలో సింధనూరు పట్టణంలో బైకులు, బొలెరో వాహనాల దొంగతనం కేసుల్లో జైలుశిక్ష కూడా పడింది.

**బొలెరో దొంగతనం.**

మార్చి నెలలో చిక్కబళ్లాపూర్‌లో బొలెరో వాహనాన్ని దొంగిలించి, నెంబర్ ప్లేట్ తొలగించి దొంగతనాలకు ఉపయోగిస్తున్నారు. దీనిపై చిక్కబళ్లాపూర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

**బైక్ దొంగతనం.**

ఏప్రిల్ నెలలో యాదగిరి జిల్లా మైలాపుర గ్రామంలో హోండా షైన్ బైక్‌ను దొంగిలించారు. దీనిపై యాదగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

**పశువుల దొంగతనం.**

గత మే నెలలో డి. హీరేహల్‌లో ఒక ఆవును దొంగిలించి బెంగళూరు సంతలో యాభై వేల రూపాయలకు విక్రయించారు. జూన్ ఏడో తేదీన అదే ప్రాంతంలో మరో ఆవును దొంగిలిస్తుండగా స్థానికులు గమనించడంతో పారిపోయారు. ఆ సమయంలో వదిలిపెట్టిన బైక్‌ను తిరిగి తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

బొలెరో పికప్ వాహనం, హోండా షైన్ మోటార్ సైకిల్, ఆవును అమ్మగా వచ్చిన సొమ్ములో మిగిలిన నగదు నలభై వేల రూపాయలు, నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్‌కు తరలిస్తున్నామని, ముఠాలో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. నిందితులను పట్టుకున్న సబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు గంగన్న, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు నాగరాజు, రామాంజనేయులు, మల్లికార్జున, రమేష్ లను ఉన్నతాధికారులు అభినందించారు.

# అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తి మండలం జక్కలచెరువు గ్రామం నందు 20 లక్షల రూపాయల తో నిర్మించిన నూతన సిసి రోడ్లు మ రియు డ్రైనేజీ కాలువలను గుంతక ల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువ నేత గు త్తి మరియు పామిడి టిడిపి ఇన్చా ర్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎ మ్మెల్యే గుమ్మనూరు జయరాం మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్ప డి రెండు సంవత్సరాలు అయింది ఈ రెండు సంవత్సరాల కాలంలోనే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వ ర్యంలో రాష్ట్ర అభివృద్ధిలో దూసు కుపోతోంది అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం గుత్తి మం డలం జక్కలచెరువు గ్రామం నందు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మించి వాటిని ఈ రోజు ప్రారంభించడం చాలా సం తోషంగా ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం మరియు ఆయన తనయుడు యువ నేత గుత్తి మరి యు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ హాజరై ప్రారంభించ డం చాలా సంతోషంగా ఉందని ఎ మ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలి యజేశారు గడిచిన రెండు సంవత్స రాల కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల అమలుప రుస్తూ అటు సంక్షేమం ఇటు అభివృ ద్ధి కార్యక్రమాలు రెండు ఒకే తాటిపై తీసుకువచ్చి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశం లోనే నెంబర్ వన్ సీఎంగా నిలిచా రని ఇలాంటి ప్రభుత్వానికి వేరే పార్టీ వారు సైతం శభాష్ అని మెచ్చుకునే లా నారా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని ఈ సంద ర్భంగా తెలియజేశారు ఏది ఏమైనా అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రాబోయే మూడు సంవత్సరా లలో కూడా అభివృద్ధి చేస్తామని ఎ మ్మెల్యే మరియు గుమ్మనూరు ఈ శ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి మండల మరియు పట్టణ కూ టమి నాయకులు కార్యకర్తలు మరి యు జక్కలచెరువు గ్రామ ముఖ్య టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏ.పీ.టీ.డబ్ల్యూ.ఆర్ స్కూల్ బాలికల గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల ప్రారంభం

- ప్రిన్సిపాల్ కే.అరుణ



**కర్నూలు – సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా కేంద్రంలోని ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే. అరుణ గురువారం నాడు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుండి అర్హులైన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్షలు లేకుండా "డైరెక్ట్ రిక్రూట్మెంట్" (నేరుగా ప్రవేశాలు) పద్ధతిలో సీట్లు కేటాయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యాపరంగా వెనుకబడిన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో నేరుగా ప్రవేశం కల్పిస్తారు. ప్రభుత్వ వసతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపికైన విద్యార్థులకు పూర్తి ఉచితంగా నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్య, ఉచిత వసతి (హాస్టల్), పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫారాలు అందించబడతాయన్నరు. తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ పిలుపు "గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మా పాఠశాల ఒక చక్కని వేదిక. కర్నూలు జిల్లా పరిసర ప్రాంతాల ఎస్టీ సామాజిక వర్గ తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ప్రిన్సిపాల్ కే. అరుణ పిలుపునిచ్చారు.

## నూతన తాసిల్దార్‌ను కలిసిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అరుణాని పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.గుంతకల్ రెవెన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల చాకరి రవి, మరియు జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి హరిప్రసాద్ యాదవ్ గురువారం తాసిల్దార్ కార్యాలయంలో నూతన తాసిల్దార్‌ను కలిసి పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా ఒక మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. ఉరవకొండ మండల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ మర్యాదపూర్వక సత్కార కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మీనుగా రామాంజనేయులు, సోషల్ వర్కర్ ప్రభాకర్, ఫోటోగ్రాఫర్ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు. తమను కలిసి అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ తాసిల్దార్ అరుణా గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణహితంగా మొహరం జరుపుకుందాం

-అటవీ శాఖ అధికారులు పిలుపు

**నార్పల– సూర్య వాస్తవం :** మండల పరిధిలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూగుడు గ్రామంలో అటవీ శాఖ అధికారులు గురువారం పర్యటించారు. రాబోయే మొహరం పండుగ ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జున, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకటరమణలు ఈ పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొహరం పండుగ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసే అగ్నిగుండాల (అలాయ్ బాల్) కోసం ఎక్కడా కూడా పచ్చని చెట్లను నరకకూడదని గ్రామ ప్రజలకు స్పష్టం చేశారు. ప్రకృతికి, పచ్చదనానికి ఎటువంటి హాని జరగకుండా చూడాలని, కేవలం ఎండిన కంపచెట్లను మాత్రమే అగ్నిగుండాల కోసం సేకరించి వెలిగించుకోవాలని సూచించారు.ప్రస్తుత పర్యావరణ పరిస్థితులను, జిల్లా కలెక్టర్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నియమాలను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సాంప్రదాయాలను గౌరవిస్తూనే, ప్రకృతిని కాపాడుకోవడానికి గ్రామ ప్రజలు, భక్తులు అటవీ శాఖకు సహకరించాలని వారు కోరారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం



**పామిడి –సూర్య వాస్తవం :** పామిడి లో ఈనెల 14వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ , లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు , రఘువీర్ కోరారు.

## బాలికలు ఉచిత హాస్టల్ సౌకర్యంను సద్వినియోగం చేసుకోండి

- సింగనమల మండల విద్యాశాఖ అధికారులు నరసింహ రాజు, శివప్రసాద్

**శింగనమల–సూర్య వాస్తవం :** శింగనమల మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఈ ఏడాది 9,10తరగతి చదువుతున్న బాలికలతో పాటు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరంలు చదువుతున్న బాలికలు ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారులు నరసింహా రాజు,శివప్రసాద్ లు తెలియ జేశారు.

శింగనమల మండల కేంద్రంలోని 9,10 వ తరగతిలో చదువుతున్న బాలికలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాలికలు వసతి గృహంలోని సీట్ల కోసం హాస్టల్ వార్డెన్ సంప్రదించ గలరని వారు తెలియజేశారు. కెజిబివి టైప్ 4, మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంను సద్వినియోగం చేసుకోగలరని మనవి చేశారు.



# ప్రతిభావంతులైన
# యాదవ విద్యార్థినీ,విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పామిడి- సూర్య వాస్తవం:** ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ప్రతిభావంతులైన యాదవ విద్యార్థినీ--విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా యాదవ సంఘం భవనములో జిల్లాఎడ్యుకేషన్ ట్రస్ట్ మరియు జిల్లాయాదవ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్ లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల మరియు కాలేజీలలో చదివిన 160 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా యాదవ సంఘం జిల్లాట్రస్ట్ చైర్మన్ పోతుల నాగరాజుయాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయాదవ్ మాట్లాడుతూ విద్యే సమాజ ప్రగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకూడదని,అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ట్రస్ట్, సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అంతేకాకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు లక్ష్యంగా గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కోచింగ్, స్టడీ మెటీరియల్ అందించేందుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని కూడా ట్రస్ట్ మరియు యాదవ సంఘం చేయూతనిస్తుందని ప్రకటించారు. ప్రతిభతో పాటు పట్టుదల ఉన్న విద్యార్థులను గుర్తించి వారి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.యాదవ సమాజంలోని ప్రతి కుటుంబాన్ని ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో వెబ్సైటు ద్వారా అందరినీ ఏకం చేయాలని సంఘం నాయకులు ఆన్లైన్




విధానాన్ని రూపొందించారని, ఈవేదిక ద్వారా విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై పరస్పర సహకారం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా, యాదవ సంఘానికి శాశ్వత గుర్తింపుగా సంఘ భవనం నిర్మాణానికి అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు వెల్లడించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో ఆలక్ష్యాన్ని త్వరలోనే సాకారం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఈకార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డా.. పోతుల నాగరాజు,సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, కార్మిక వెల్ఫేర్ చైర్మన్ వెంకటశివుడు యాదవ్,కార్పొరేషన్ డైరెక్టర్స్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కేసయ్య యాదవ్, ట్రస్ట్ మరియు సంఘం నాయకులు నాగభూషణం, శ్రీనివాసులు, లక్ష్మినరసప్ప,మాధవ్, పూజారి రాజశేఖర్, ప్రభాకర్, కృష్ణమూర్తి, సదశివా, నారాయణస్వామి, నరసింహులు, శ్రీధర్,గోపినాథ్, నాగేశ్వరావు, ఆవుల చక్రధర్,పోతుల రాధాకృష్ణ, చంద్రశేఖర్,జైపాల్, గోపాల్, సత్యనారాయణ, నాగేశ్వరి, యుగంధర్, వరదరాజులు,హేమంత్, సాయినాథ్, శ్రీ రాములు, పార్థ సారథి, సందీప్, రుద్రనంద, రాధమ్మ, రవి, గణేష్ బాబు, వీర, చంద్రాయుడు, పామిడిపెరమసాని.రామాంజినేయులు, సురేంద్ర,ఇప్పేరుశైలు, సభ్యులు, యాదవ సంఘం నాయకులు, ప్రముఖులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి...

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**
**- రహదారి ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ**
**- ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జాతీయ రహదారి-44 పై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రాప్తాడు మండలం బొమ్మేపర్తి క్రాస్ వద్ద గల జాతీయ రహదారి 'బ్లాక్ స్పాట్' (ప్రమాదకర ప్రాంతం)ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్శనలో ఎస్పీ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను, అక్కడి రోడ్డు మార్గాల పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. భవిష్యత్తులో ఇక్కడ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.? జిల్లా ఎస్పీ వెంట అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, రాప్తాడు సి.ఐ వెంకటేశులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది వెళ్లారు.

## పంటల సాగుకు ముందే భూసార పరీక్షలు తప్పనిసరి వ్యవసాయ అధికారి పి.రాము

**కూడేరు - సూర్య వాస్తవం:** రైతులు తమ పొలాల్లో పంటలు సాగు చేసే సమయంలో ఖచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకోవాలని విశాఖపట్నం ఆగ్రో ఎకనామిక్ రీసెర్చ్ సెంటర్ పరిశోధనాధికారి డాక్టర్ కె. రాంబాబు, కేంద్ర వ్యవసాయశాఖ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారి డాక్టర్ పి. రాము పేర్కొన్నారు. ?కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం, కడదరకుంట తదితర గ్రామాల్లో గురువారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు మంచి దిగుబడులు సాధించి రాణించాలంటే భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేపట్టాలన్నారు. నేలలోని పోషకాల లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు.భూమిలో ఏయే పోషకాలు (నత్రజని, భాస్వరం, పొటాషియం వంటివి) ఎంత మోతాదులో ఉన్నాయో స్పష్టంగా తెలుస్తుంది. అవసరమైన మేరకే ఎరువులను వాడటం వల్ల పెట్టుబడి ఖర్చు వృథా కాకుండా ఉంటుంది. నేల రకాన్ని బట్టి ఏ పంటలు వేస్తే ఎక్కువ లాభాలు వస్తాయో నిర్ణయించుకోవచ్చు. భూమి ఆరోగ్యం రక్షించబడుతుంది: మితిమీరిన రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూమి నిస్సారమవ్వకుండా కాపాడుకోవచ్చు. రైతులు తమ పొలాల్లోని మట్టి నమూనాలను సేకరించి, సమీపంలోని భూసార పరీక్ష కేంద్రాలకు పంపి పరీక్షించుకోవడం ద్వారా తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.



## వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసి చీఫ్ సెక్రటరీ



**రాయచోటి-సూర్య వాస్తవం :** నియోజకవర్గ కేంద్రమైన రాయచోటి పట్టణం లోని రాజధాని కల్యాణ మండపంలో గురువారం జరిగిన ప్రముఖ త్రివేణి హోటల్ యజమాని మహమ్మద్ తాజ్ సోదరుడు, షబ్బీర్ కుమారుడు మహమ్మద్ అలీ నిఖా వేడుకలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ చీఫ్ సెక్రటరీ అమీర్ హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇమ్రాన్, అమీర్, వెంకట్రావురాజు తదితరులు బంధుమిత్రులు హాజరై వధూవరులను శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీడీపీకి ఊహించని షాక్

**- వైసీపీలోకి భారీగా వలసలు**
**- మాజీ మంత్రి సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ సమక్షంలో 10 కుటుంబాలు వైసీపీలోకి చేరిక**



**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శింగనమల మండలం రాచేపల్లి పంచాయతీకి చెందిన పలువురు కీలక టిడిపి నాయకులు, వారి కుటుంబాలు పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)లో చేరారు.వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ సమక్షంలో మొత్తం 10 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చు కున్నాయి.వారు బి.రవీంద్ర నాథ్ రెడ్డి,వి. అమర్నాథ్, ఎస్.రామంజ నేయులు,ఆర్.అరుణ్ కుమార్ రెడ్డి యు.రమేష్,ఎన్.ఆదినారాయణ (చంటి)బి.శ్రీనివాసులు,పి.వంశీ,బి.ధనుంజయరెడ్డి,జి.వేణుగోపాల్,పి.వెంకటరమణ,యు.బాల చంద్ర సి.డాక్టర్ వెంకటేష్ నాగేంద్ర, పార్టీలోకి వచ్చిన నాయకులకు మాజీమంత్రి శైలజనాథ్, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి వైఎస్ఆర్సిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆలమూరు పరంధామ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు నీలం భాస్కర్ టిడిపికి స్థానికంగా నష్టం జరిగింది అని అన్నారు రాచేపల్లి పంచాయతీలో బలమైన పునాది ఉన్న 10 కుటుంబాలు ఒకేసారి పార్టీని వీడటం స్థానిక టిడిపి శ్రేణులను ఆత్మరక్షణలో పడేసింది. వైఎస్ఆర్సిపి నాయకత్వంపై నమ్మకం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, అలాగే స్థానిక నాయకత్వంపై నమ్మకంతోనే తాము వైఎస్ఆర్సిపిలో చేరుతున్నట్లు వలస వచ్చిన నాయకులు స్పష్టం చేశారు. రాజకీయ ప్రాధాన్యత గల శింగనమల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలాన్ని మరింత పెంచే దిశగా తరిమెల వంశీ గోకుల్ రెడ్డి ఈ చేరికలను ముమ్మరం చేయడం స్థానిక రాజకీయాల్లో చర్చ నీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు బోయ నరేష్ ,శంకర్ ,సుంకన్న ,ఇరువెందుల బాలగంగిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గంగిరెడ్డి, ఉల్లికల్లు ఆదినారాయణ, కార్యకర్తలు మరియు రాచేపల్లి గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా సిద్ధం చేయండి

**- విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశం**



**అనంతపురం విద్య - సూర్య వాస్తవం :** ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా జాప్యం లేకుండా తక్షణం సిద్ధం చేయాలని విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశించారు. అమరావతి నుంచి గురువారం సాయంత్రం ఆయన అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. జిల్లాల పునర్విభజన అనంతరం కొత్త జిల్లాలకు ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితా గురించి ఆయన జిల్లాల వారీగా ఆరా తీశారు. అనంతపురం జిల్లాకు సంబంధించి తాము సమగ్ర నివేదికలు సిద్ధం చేసినట్లు ఏడీ -1 మునీర్ ఖాన్ తెలపడంతో అడిషనల్ డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర అంశాలపైనా చర్చించి తగిన సలహా, సూచనలు ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయ సూపరింటెండెంట్లు ఆదినారాయణ, జగదీశ్, లక్ష్మీనారాయణ, ఐటీ విభాగం ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ రాం ప్రసాద్, కార్యాలయ ఉద్యోగులు వంశీ, చక్రీ, సూర్య హాజరయ్యారు.

# మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టులో భారీ ఊరట!



**తాడిపత్రి - సూర్య వాస్తవం :** వైస్సార్సీపీ సీనియర్ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెద్ద ఉపశమనం లభించింది. తాడిపత్రి నియోజకవర్గంలో ఆయన స్వేచ్ఛగా పర్యటించడానికి, రాజకీయ కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి న్యాయస్థానం పచ్చజెండా ఊపింది రాజకీయ కార్యక్రమాలకు అనుమతి: నియోజకవర్గ పరిధిలో ఎలాంటి ఆంక్షలు లేకుండా పెద్దారెడ్డి తన రాజకీయ కార్యకలాపాలను యధావిధిగా కొనసాగించవచ్చు. ఆయన పర్యటనలు, పబ్లిక్ మీటింగ్‌ల దృష్ట్యా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన పోలీస్ భద్రత కల్పించాలని హైకోర్టు ఉన్నతాధికారులను ఆదేశించింది.

# విద్యార్థి ప్రతిభకు జిల్లా యాదవ సంఘం పురస్కారం



**పామిడి- సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాకు చెందిన జిల్లాయాదవ సంఘం భవనములో బుధవారం 10వ.తరగతి యందు విశేష ప్రతిభ కనబరిచి 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా యాదవ సంఘం ప్రతిభా పురస్కారం తోపాటు శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం,షీల్డ్, నగదు 1000 రూపాయలును అందజేశారు. ఈపురస్కారాన్ని కదిరిపల్లి గ్రామానికి చెందిన జిలక నాగార్జున యాదవ్,నాగలక్ష్మి దంపతుల కుమారుడు జిలక రాజమోహన్ యాదవ్ పామిడి శ్రీసరస్వతీ విద్యా మందిరంలో చదివి 10వ.తరగతిలో 530 మార్కులను సాధించినందుకు జిల్లాయాదవసంఘం అధ్యక్షుడు రామకృష్ణయాదవ్, సంస్థ అధ్యక్షులు పోతుల నాగరాజుయాదవ్‌ల చేతుల మీదుగా పురస్కారమును అందుకున్నడు. వారు సన్మానించి ప్రశం సాపత్రం, షీల్డ్ తోపాటు 1000 రూపాయల పారితోషకంను అందజేశారు. అందులకు విద్యార్థి తల్లి దండ్రులు వారికి ఆనందముతో అభినందనలు తెలిపారు.

## శ్రీ దొన రామేశ్వరునికి ప్రత్యేక పూజలు



**శింగనమల- సూర్య వాస్తవం :** శిశీగనమల మండలం చిన్న జలా లపురం గ్రామంలో వెలిసిన శ్రీ ధోన రామేశ్వర స్వామికి గురువారం ఏకాదశి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వాములు వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణ చేసి అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదము, అన్నదాన కార్యక్రమం నిర్వహింపాకం.

## కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఘనగా లక్ష్మీ కుబేర వ్రతం



**పామిడి - సూర్య వాస్తవం:** అధిక జేష్ఠ మాసం పరమఏకాదశి సందర్భంగా పామిడి ఆర్యవైశ్య మాతృ మండలి వారు లక్ష్మీ కుబేర వ్రతం అత్యంత ఘనంగా చేశారు. కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో వందలాది మంది భక్తులు ఈ వ్రతం చేశారు. ఆలయ అర్చకుడు ఏ. రఘునాథ శర్మ వేద మంత్రాల నడుమ వ్రతం చేశారు. 33రకాల పిండి వంటలు తయారు చేసి అమ్మవారికి నివేదన చేశారు. భక్తి భావం తో భక్తులు ఆచరించారుమహమంగళ హారతి గావించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి మేయర్ పంచాయతీ కార్యాలయంను గురు వారం జిల్లా పంచాయతీశాఖ అధికారి నాగరాజు నాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై వివరణలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సీజన్ వ్యాధులు వ్యాపించకుండా చూడాలని, శుభ్రత పరిశుభ్రతను సక్రమంగా నిర్వహించాలని వారానికి ఒకసారి వచ్చే స్వచ్ఛ పథంను ఒకే ప్రాంతం కాకుండా కొన్ని ప్రాంతాలను ఎన్నుకొని శుభ్రపరచాలని సూచించారు. తాగునీరు సమస్య తలెత్తుకోకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో (ఈవో) అశ్వర్థ నాయుడు, కార్యాలయము సూపరింటెంట్ ఖాజా మహమ్మద్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమ సంఘంలోకి 30 కుటుంబాల చేరిక

**- జై భీమ్ నినాదాలతో మారుమోగిన సాయినాథపురం**



**మైదుకూరు - సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు పుర పాలక సంఘం పరిధిలోని సాయినాథపురం కొత్తకొట్టలు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అడుగులు వేస్తున్న ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట ఆధ్వర్యంలో గురువారం సుమారు 30 కుటుంబాలు సంఘంలో చేరాయి. ఈ సందర్భంగా విలియమ్ కలమలమిట్ట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సంఘంలో చేరిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, కొత్తకొట్టాలులో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపైన, మౌలిక వసతుల సాధన కోసం తాము అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే అక్కడ నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు తప్పకుండా ప్రభుత్వ ఇంటి పట్టాలు వచ్చే వరకు అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఒక 'వీరనారి'గా నడుము బిగించి, తమ హక్కుల సాధన కోసం చైతన్యంతో అడుగు ముందుకు వేయాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల గురించి అందరూ చర్చించుకోగా, ఆ ప్రాంతమంతా "జై భీమ్" నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో పసల సంతోషి, ఉప్పలపాటి సుందరమ్మ, గొల్లపల్లి సంతోషి, నాగులారం కుమారి, పందింటి మేరి, ఉప్పలపాటి మరియమ్మ, ఉప్పలపాటి హేమ, గొల్లపల్లి ప్రోధనమ, పసల మేరి, పసల రాణి, సింగమల దేవక్క, పిల్లి సారమ్మ, మాణిక్యమ్మ, కుమారి (గౌసియా), జేస్తాది రుతు, జెస్తాది రాజమ్మ, గుడిమే సరస్వతి వంటి వీరనారిమణులతో పాటు పసల దానం, పసల కళ్యాణ్, పసల చిన్నపుల్లయ్య, లంకల శంకర్ యాదవ్, గొల్లపల్లి వినోద్, ఉప్పలపాటి భాస్కర్, నాగుల రాముడు, పసల విజయ్, పసల అజయ్, జమ్మయ్య, జేస్తాది దానం, జేస్తాది చిన్న ఓబులేసు, గుడిమే మోషన్, ఉప్పలపాటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల ఫంక్షన్‌కు హాజరైన జనసేన నాయకులు

**గుత్తి - సూర్య వాస్తవం:** ముఖ్య అతిథిగా హాజరైన చిన్నారి ని ఆశీర్వదించిన గుంతకల్ నియోజ కవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ,ఈ శు భ కార్యం లో జనసేన పార్టీ గుత్తి మండల,ప ట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు,పాటిల్ సురేష్,మిద్దె ఓబులేసు, ఆముదాల రమేష్,సుబ్బ య్య, సుంకర నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవలో ఫ్యాక్షన్ గ్రామం

**- మొయిళ్లచెరువు గ్రామస్తులను అభినందించిన సాయినాథ్ శర్మ**
**- గ్రామంలో శాంతి కుసుమాలు పూయించండి : సాయినాథ్ శర్మ పిలుపు**



**మొయిళ్లచెరువు- సూర్య వాస్తవం:** ఒకప్పుడు కరుడుగట్టిన ఫ్యాక్షన్ కార్య కలాపాలకు నిలయంగా పేరొందిన కమలాపురం నియోజకవర్గంలోని వీరపు నాయునిపల్లె మండలం మొయిళ్లచెరువు గ్రామం నేడు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామ ప్రజలు ఫ్యాక్షన్ వాతావరణానికి వీడ్కోలు పలికి ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయడం అభినందనీయమని వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. గ్రామదేవతలైన గంగమ్మ, అంకాలమ్మ, ఎల్లమ్మ దేవతల కోసం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో లక్షలాది రూపాయల వ్యయంతో మూడు ఆలయాలను నిర్మించి ప్రతిష్ఠించారు. మండల రోజుల ఉత్సవాల సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయినాథ్ శర్మను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు ఆయన గ్రామానికి చేరుకుని మూడు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కలిసికట్టుగా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం హృదయపూర్వకంగా అభినందనీయమన్నారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామం నేడు ప్రజల ఐక్యతతో ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగడం శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందితే గ్రామ అభివృద్ధితో పాటు పరస్పర విభేదాలు తొలగిపోయి శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. సాయినాథ్ శర్మ గ్రామానికి చేరుకోగానే ఆలయ కమిటీ సభ్యులు, అభిమానులు బాణాసంచా పేల్చి, శాలువాలు కప్పి, పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము ఆహ్వానించగానే గ్రామానికి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సాయినాథ్ శర్మకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

**- రాష్ట్ర బాలుర హక్కుల కమిషన్ సభ్యులు ధోని శ్రీనివాసులు**





**చెన్నూరు - సూర్య వాస్తవం:** మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్‌ను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ దోని శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈ ఓ) శంషుద్దీన్, ఐసిడిఎస్ పీడీ రామాదేవి, గురువారం ఎంఈవో సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ దోని శ్రీనివాసులు మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయడం ఒక బృహత్తర కార్యక్రమమని, దీని ద్వారా విద్యార్థులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనం అందుతున్నదని తెలిపారు. వంటశాలలో పనిచేస్తున్న సిబ్బంది పరిశుభ్రతతో కూడిన ఆరోగ్యకరమైన ప్రమాణాలను ఆహారాన్ని తయారు చేసి అందించాలని సూచించారు. స్మార్ట్ కిచెన్ పరిధిలో ఎన్ని పాఠశాలలకు, ఎంతమంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారనే విషయాలను ఎంఈవో సునీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనం తయారీ విధానం, ఆహార పాత్రల శుభ్రపరిచే విధానం, బాయిలర్, ఆర్ఓ ప్లాంట్, బయోగ్యాస్ ప్లాంట్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సునీత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎనమల సుధాకర్, టీడీపీ సీనియర్ నాయకులు ఏటూరి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల కల సాకారం..

**- బీడీ కార్మికులకు ఇళ్ల పట్టాల పంపిణీ**




**తాడిపత్రి - సూర్య వాస్తవం :** తాడిపత్రి రూరల్ పరిధిలోని హుస్సేనాపురం ప్రాంతంలో శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి బీడీ కార్మికులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ, హుస్సేనాపురంలో ఇళ్ల పట్టాల పంపిణీతో దాదాపు 30 ఏళ్ల కల నెరవేరిందన్నారు. 1994లో అప్పటి ఎమ్మెల్యే జెసి దివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీడీ కార్మికులు, పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం ఆ పట్టాలను రద్దు చేసి ఇతరులకు కేటాయించేందుకు ప్రయత్నించిందని, దీనిపై కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకువచ్చామని తెలిపారు. దీంతో అసలు లబ్ధిదారులకు తిరిగి ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, ప్రతి లబ్ధిదారుడికి సుమారు రూ.2.50 లక్షల మేర గృహ నిర్మాణ సహాయం మంజూరైనట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో రోడ్లు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాను ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నానని, ఇక ఆలస్యం చేయకుండా ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్ఎంపి క్లినిక్‌లలో తనిఖీ



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** మండల కేంద్రంలో పలు ఆర్ఎంపి క్లినిక్ లను గురువారం బద్వేల్ డివిజనల్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆర్ఎంపీ క్లినిక్ లను పరిశీలించి,ప్రభుత్వం అందించిన చెక్ లిస్ట్ ప్రకారం మానిటరింగ్ చేస్తున్నామని అందులో భాగంగానే ముందుగా వనిపెంటలో తనిఖీ చేశామని,ఇప్పటివరకు 12 క్లినిక్ లను పరిశీలించామని,ప్రభుత్వం చెప్పినట్లుగా ఆర్ఎంపీలు పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవద్దని,అలాగే నేమ్ బోర్డు కు కూడా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే పెట్టుకోవాలని ఆర్ఎంపీలకు సూచించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.మఠం మెడికల్ ఆఫీసర్ సంపత్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

**- రాయచోటిలో జరగనున్న భారీ శాంతియుత నిరసన ర్యాలీకీ ప్రతి ఒక్కరు తరలి రావాలి.**

**- అన్నమయ్య జిల్లా ఏంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా రాయచోటిలో జరగనున్న భారీ శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమానికి మండ లంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు ప్రతి ఒక్కరు తరలి రావాలని అన్నమయ్య జిల్లా ఏంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ప్రజలను మోసం చేస్తూ వెన్నుపోటు పొడిచిందన్నారు. కావున శాంతియుత ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.


## పులివెందుల విజయోత్సవ ర్యాలీకి వేంపల్లె నుంచి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పులివెందులలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి వేంపల్లె మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారం టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటార్ బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు వేంపల్లె పరిధిలోని పలు ప్రాంతాల నుంచి కార్యకర్తలు ముందుగానే సమీకరించబడ్డారు. ఈ కార్యక్రమంలో దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు 100 మోటార్ బైకులతో పాల్గొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. వారు నినాదాలతో పులివెందుల వైపు బయలుదేరిన కార్యకర్తలు కూటమి ప్రభు త్వానికి తమ మద్దతును ప్రకటించారు. విజయోత్సవ కార్యక్రమాన్ని ఉత్సాహభరితం గా నిర్వహిస్తూ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

# అల్లు అరవింద్ బ్యాచ్ జుట్టు సీక్రెట్ ఇదేనా..

## విశ్వక్ ఫన్నీ కామెంట్స్ ...



దీవానా మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఫుల్ ఎంటర్టైనింగ్ గా సాగింది. ఈవెంట్ కు గెస్ట్ గా వచ్చిన మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తనదైన పంచులతో స్టేజ్ మీద అదరగొట్టాడు. ముఖ్యంగా గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ ను టార్గెట్ చేస్తూ అతను సరదాగా వేసిన సెటైర్లు అక్కడున్న వారిని కడుపుబ్బా నవ్వించాయి. నిర్మాతల గ్లామర్, వాళ్ల జుట్టు గురించి విశ్వక్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట గట్టిగా హైలైట్ అవుతున్నాయి. 5 సాధారణంగా సినిమాలు తీసే నిర్మాతలు అంటే ఎప్పుడూ టెన్షన్ తో ఉంటారు. ప్రాజెక్ట్ మొదలైనప్పటి నుంచి థియేటర్లలో రిలీజ్ అయ్యే వరకు వాళ్లకు ప్రశాంతత ఉండదు. ఆ ఫైనాన్షియల్ ఒత్తిడికి మెల్లగా ముఖంలో నవ్వు మాయమైపోయి, ఉన్న జుట్టు కూడా ఊడిపోయి ఎండిపోయినట్లు తయారవుతారు. సినిమా ఫీల్డ్ లో ప్రొడ్యూసర్స్ పరిస్థితి ఎప్పుడూ ఇలాగే టెన్షన్ గా ఉంటుందని విశ్వక్ అసలు మేటర్ స్టార్ట్ చేశాడు. కానీ టాలీవుడ్ లో ఒక బ్యాచ్ కు మాత్రం ఈ రూల్ అస్సలు వర్తించదని విశ్వక్ ఫన్నీగా అన్నాడు. అల్లు అరవింద్ గారి గ్యాంగ్ లో ఉన్న నిర్మాతలంతా ఒకటే హ్యాండ్సమ్ ప్రొడ్యూసర్స్ అని ఒక క్రేజీ కామెంట్ చేశాడు. వీళ్ళు సినిమాలు తీస్తున్న కొద్దీ జుట్టు ఊడిపోవాల్సింది పోయి, రోజురోజుకూ మరింత గ్లామర్ గా తయారవుతున్నారని చెప్పి ఈవెంట్ లో విపరీతమైన ఫన్ క్రియేట్ చేశాడు. గీతా ఆర్ట్స్ కాంపౌండ్ లోని నిర్మాతల పేర్లను కూడా విశ్వక్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించాడు.

ఎస్కేఎన్, బన్నీ వాసు, ధీరజ్ లతో పాటు ఇప్పుడు దీవానా నిర్మాత వాసు కూడా ప్రొడ్యూసర్ అయ్యాక మునుపటి కంటే చాలా స్మార్ట్ గా తయారయ్యాడని అన్నాడు. వీళ్ళని చూస్తుంటే సినిమాలు తీస్తే జుట్టు ఊడిపోతుందనే రూల్ కరెక్ట్ కాదేమో అనే డౌట్ వస్తోందని విశ్వక్ అందరిని నవ్వించాడు.అక్కడితో ఆగకుండా డైరెక్ట్ గా అల్లు అరవింద్ వైపు చూస్తూ ఒక ఫన్నీ కౌంటర్ వేశాడు. ఏంటి సార్ సినిమాలు తీసే కొద్దీ మీ జుట్టు కూడా చాలా స్ట్రాంగ్ గా తయారవుతోంది కదా అని విశ్వక్ అడిగేసరికి ఆడిటోరియం మొత్తం నవ్వులతో దద్దరిల్లింది. యంగ్ హీరో వేసిన ఈ ఊహించని పంచ్ కు సీనియర్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ కూడా పగలబడి నవ్వారు. ఆయన కూడా విశ్వక్ సెన్స్ ఆఫ్ హ్యూమర్ ను బాగా ఎంజాయ్ చేశారు. ఏదేమైనా దీవానా ప్రమోషన్స్ లో విశ్వక్ చేసిన ఈ హడావుడి సినిమాకు మంచి మైలేజ్ ఇచ్చింది. సోషల్ మీడియాలో కూడా అల్లు అరవింద్ గారి గ్యాంగ్ ఒకటే హ్యాండ్సమ్ ప్రొడ్యూసర్ గ్యాంగ్ అంటూ మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. పెద్దవాళ్ళతో ఇలాంటి సరదా వాతావరణం క్రియేట్ చేయడం వల్ల చిన్న సినిమాలకు జనాల్లో ఈజీగా అటెన్షన్ దక్కుతుంది. మొత్తానికి విశ్వక్ తన మార్క్ ఎంటర్టైన్మెంట్ తో ఈవెంట్ ను సూపర్ సక్సెస్ చేశాడు.

## నా జీవితంలో ఓ కొత్త మలుపు



సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భైరవి అర్థ్యా హీరోయిన్‌గా శివ వరప్రసాద్ దర్శకత్వంలో తాటి బాలకృష్ణ నిర్మించిన సినిమా'కొత్త మలుపు'. ఈ సినిమా నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా హీరోయిన్ భైరవి అర్థ్యా మీడియాతో ముచ్చటించారు. నేను అస్సాంకు చెందిన అమ్మాయిని. చిన్నప్పటి నుంచే సినిమాలు, నటన అంటే చాలా ఇష్టం. నా చదువుతో పాటు ఆడిషన్స్ ఇవ్వడం మొదలు పెట్టాను. ఆ కృషి ఫలితమే ఈ సినిమా. ఈ చిత్రంలో నా పాత్ర పేరు వరలక్ష్మి. కొన సీమకు చెందిన అమాయకమైన గ్రామీణ యువతి. చాలా స్వేచ్ఛగా, మనసుకు నచ్చినట్టు జీవించే అమ్మాయి. సహజత్వానికి దగ్గరగా ఉండే అందమైన పాత్ర ఇది. నటిగా నాకు మంచి అవకాశాన్ని ఇచ్చిన క్యారెక్టర్. తెలుగు నేర్చుకున్నప్పటికీ గోదావరి ప్రాంత యాసను పట్టుకోవడం అంత సులభం కాదు. అయితే దర్శకుడు శివ వరప్రసాద్ చాలా ఓపికగా ప్రతి సన్నివేశాన్ని వివరించేవారు. ఏ డైలాగ్ అర్థం కాకపోయినా సులభంగా చెప్పి నటించడానికి సహాయపడ్డారు. హీరో ఆకాష్ కూడా ఎంతో సహకరించారు. మా నిర్మాత బాలకృష్ణ ఎక్కడా రాజీపడలేదు. ఈ సినిమాని ఇప్పటికే మూడు సార్లు చూశాను. చాలా బాగా వచ్చింది. ఇందులో కుటుంబ భావోద్వేగాలు, వినోదం, కామెడీ, సస్పెన్స్ అన్నీ ఉన్నాయి. ప్రతి వర్గం ప్రేక్షకుడికి కనెక్ట్ అయ్యే అంశాలు ఉన్నాయి. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాను.

## సింగీతం తెలుగు సినిమాకు భీష్మాచార్యుడు: చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం'. నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'సింగీతం శ్రీనివాసరావు తెలుగు సినిమాకు ఒక ఆస్తి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించడమే కాకుండా, అనేకమంది కళాకారులకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన సింగ్ గీతం భారతీయ సినీ చరిత్రలో మరో మైలురాయిగా నిలవాలని కోరుకుంటున్నాను. సింగీతం, నాగ్ అశ్విన్‌ల కలయిక స్ఫూర్తిదాయకం. ' అని పేర్కొన్నారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఓ గ్రామంలో చోటుచేసుకునే వింత సంఘటనల నేపథ్యంలో సాగుతుంది.



# అంగరంగ వైభవంగా ఫిఫా సంబరాలు

## ఉర్రూతలూగించిన పాప్ సింగర్ షకీరా, హాలీవుడ్ స్టార్ సల్మా హయెట్

## అబ్బుర పరచిన లేజర్ షో




మెక్సికో సిటీ: ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీ గురువారం అర్ధరాత్రి మెక్సికో నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రపంచ ప్రఖ్యాత పాప్ సింగర్ షకీరా చేసిన డాన్స్ లతో మెక్సికో సిటీలోని 'ఎస్టాడియో అజ్టెకా' స్టేడియం ఉర్రూతలూగింది. ప్రారంభోత్సవ వేడుకలకు గ్లోబల్ పాప్ ఐకాన్ షకీరా ప్రధాన ఆకర్షణగా నిలువగా... ఆమెతో పాటు గ్రామీ అవార్డు గ్రహీత, నైజీరియన్ అఫ్రోబీట్స్ సెన్సేషన్ బర్నా బాయ్, టోర్నమెంట్ అధికారిక గీతం 'డై డై'ను ఆలపించారు. అలాగే అంతర్జాతీయ స్థాయి కళాకారులు జే బాల్విన్, బెలిండా, డానీ ఓషన్, లీలా డౌన్స్, మనా పాడిన పాటలు అభిమానులను మంత్రముగ్ధుల్ని చేశాయి. తొలి మ్యాచ్ ప్రారంభా నికి ముందు అలెజాంద్రో ఫెర్నాండెజ్ మెక్సికన్ జాతీయ గీతాన్ని, టైలా దక్షిణాఫ్రికా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఫిఫా వరల్డ్ కప్ 2026 అంబాసిడర్ హాలీవుడ్ స్టార్ సల్మా హయెక్ పినాల్ట్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. దాదాపు గంటన్నర సేపు సాగిన ప్రారంభోత్సవ వేడుకల్లో లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెక్సికో సిటీలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలు ఫుట్‌బాల్ చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా నిలిచి పోయాయి. 1970, 1986 ప్రపంచకప్‌లతో పాటు తాజా 2026 వరల్డ్ కప్‌కు ఆతిథ్యమిస్తున్న ప్రతిష్టాత్మక మైదానం 'ఎస్టాడియో అజ్టెకా'లో ఈ వేడుకలు జరిగాయి. మిలన్ కోర్టినా వింటర్ ఒలింపిక్స్‌కు క్రియేటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన మార్కో బాలిచ్ ఈ వేడుకలకు దర్శకత్వం వహించారు. 23వ ఫిఫా ప్రపంచకప్ కు మెక్సికో, కెనడా, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం క్రమంలో మిగిలిన రెండు దేశాల్లోనూ ఆరంభ వేడుకలు జరగనున్నాయి.

మెక్సికో వేడుకల అనంతరం కెనడా, అమెరికాలో కూడా ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయి. కెనడాలోని టొరంటో స్టేడియంలో శుక్రవారం రాత్రి 11:00 గంటలకు కెనడియన్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అలనిస్ మోరిసెట్ కెనడియన్ జాతీయ గీతాన్ని, అలెక్సాండర్ గాజిక్ బోస్నియా అండ్ హెర్జెగోవినా జాతీయ గీతాన్ని ఆలపించనున్నారు. నటుడు విల్ ఆర్నెట్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు.

మైఖేల్ బుబ్లే, అలెస్సియా కారా, జెస్సీ రేయెజ్, ఎలియన్నా, వెగడ్రీమ్, విలియం ప్రిన్స్, సంజయ్, బాలీవుడ్ నటి నోరా ఫతేహి తమ ప్రదర్శనలతో అలరిస్తారు. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ సో-ఫై స్టేడియంలో శనివారం తెల్లవారుజామున 5:00 గంటలకు ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి. మార్కో బాలిచ్ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో కేటీ పెర్రీ, బ్లాక్‌పింక్ లీసా, రెమా, ఫ్యూచర్, అనిట్ట వంటి గ్లోబల్ స్టార్స్ ప్రదర్శనలు చేయనున్నారు. 12న కెనడా ఐ బోస్నియా అండ్ హెర్జిగోవియా, 13న అమెరికా ఐ పరాగ్వే మ్యాచ్ లకు ముందు ఆతిథ్య దేశాల్లో ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి.

టోర్నీలో ఆడే 48జట్లను 12 గ్రూపులుగా విభజించారు. ప్రతి గూప్ లో 4జట్లు చొప్పున, ప్రతి జట్టు గ్రూప్ దశలో మూడేసి మ్యాచ్ లు ఆడనున్నాయి. ఈనెల 29నుంచి రౌండ్-32, జులై 4నుంచి ప్రి క్వార్టర్స్, 10నుంచి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లు జరగనున్నాయి. జులై 15, 16న సెమీఫైనల్స్, 19న మూడో స్థానానికి, 20న ఫిఫా టైటిల్ సంగ్రామం జరగనుంది.



## మహిళలూ కప్ కొట్టాలి

### నేటినుంచి ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్


### -- ఇంగ్లండ్ ఐ శ్రీలంక పోటీతో ప్రారంభం

### -- రాత్రి 11.00గం॥లకు

**లండన్:** ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ లో టీమిండియా టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. గత ఏడాది ఐసిసి వన్డే ప్రపంచకప్ ను చేజిక్కించుకున్న హర్మన్ ప్రీత్ సేనపై భారీ ఆశలున్నాయి. ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు శ్రీలంకతో శు క్రవారం తలపడనుంది. ఇక భారత్ తన తొలి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో జూన్ 14న బర్మింగ్‌హామ్ వేదికగా ఆడనుంది. ఈ టోర్నీలో ఆడే 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ లోని ఒక్కో జట్టు మిగిలిన 5జట్లతో ఒక్కోసారి తలపడనుంది. గ్రూప్ లీగ్ దశ ముగిసిన అనంతరం టాప్-2లో నిలిచి రెండు జట్లు సెమీస్ కు చేరనున్నాయి. ఈ క్రమంలో ఈ టోర్నీకి ముందు కెప్టెన్ల ఫొటో షూట్ గురువారం నిర్వహించారు. టోర్నీ ప్రారంభానికి ముందే 2 లక్షల టికెట్లు అమ్ముడవడంతో మెగా ఈవెంట్‌పై భారీ అంచనాలున్నాయి.

జూన్ 12 నుంచి 28వరకు లీగ్ దశ పోటీలు జరగనున్నాయి. 30, జులై 2 సెమీఫైనల్స్, జూలై 5న లార్డ్స్ వేదికగా మహిళల టి20 ప్రపపంచకప్ ఫైనల్ పోటీ జరగనుంది. గ్రూప్ 1లో భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నెదర్లాండ్స్. గ్రూప్ 2లో ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ టోర్నీ ఇంగ్లండ్ వేదికగా జరగనుండటం కూడా అభిమానులను ఆకట్టుకోవడానికి ఒక కారణం. లండన్‌లో జరిగిన కెప్టెన్ల మీట్‌కు అభిమానులు ఎక్కువ మంది రావడంపై ఐసీసీ డైరెక్టర్, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ రిచర్డ్ థామ్సన్ హర్షం వ్యక్తం చేశారు. మహిళల క్రికెట్ భవిష్యత్తులో ఎలా ముందుకు సాగుతుందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన కొనియాడారు.

## మోడీ పాలనపై తులసి రెడ్డి విమర్శలు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్ల పాలనలో దేశం ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించలేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు.గురువారం వేంపల్లె లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, ఉపాధి, ధరల నియంత్రణ, ఆర్థిక రంగం, రాజ్యాంగ వ్యవస్థల పనితీరు వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ--ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్యాకేజీలు, కడప ఉక్కు కర్మాగారం, పోలవరం ప్రాజెక్టు వంటి అంశాల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మిత్రపక్షాల మద్దతుతో కొనసాగుతోందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలకు స్పష్టమైన మెజారిటీ లభించిందని ప్రస్తావించారు.భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దేశ నిర్మాణానికి పునాది వేశారని, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలు, విద్యా--పరిశోధనా రంగాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తులసి రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వాలు ప్రచారానికి బదులుగా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీహెచ్‌సీలో యోగా సాధన ప్రారంభం



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), వేంపల్లె లో యోగా సాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ప్రతిరోజూ నిర్వహిస్తున్న ఈ యోగా కార్యక్రమంలో వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, రోగులు మరియు వారి సహాయకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని వైద్యులు పేర్కొన్నారు. యోగాంధ్ర--2026 నోడల్ అధికారి డా. ఎస్.ఎస్. రజత ఆధ్వర్యంలో, వైద్య సూపరింటెండెంట్ డా. సునీత పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు మరియు సాధారణ ప్రజలకు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వరకు ప్రతిరోజూ యోగా సాధన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్ సిబ్బంది, రోగులు, వారి సహాయకులు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యా విధానంపై మేనిఫెస్టోను విడుదల చేయనున్న కాక్రోచ్ జనతా పార్టీ




**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** తాము విద్యా విధానానికి సంబంధించిన మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం వెల్లడించారు. ప్రశ్నాపత్రాల లీకేజీలను నివారించడం, పరీక్షా ఫలితాలను సకాలంలో ప్రకటించడం, నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పారదర్శకతను మెరుగుపరచడం, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం, పరీక్షల నిర్వహణలో జాప్యం, అవకతవకల కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంపై ఈ మ్యానిఫెస్టో దృష్టి సారిస్తుందని అన్నారు. పరీక్షల్లో అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ తో నేడు పూణెలో దేశవ్యాప్త నిరసనను ప్రారంభించనున్నట్లు సిజెపి ప్రకటించిన సంగతి తెలిసిందే.సావిత్రిబాయి పూలె పూణె యూనివర్శిటీ ప్రాంగణంలో సాయంత్రం శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని, ఈ నిరసనలో పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ కూడా పాల్గొంటారని దీప్కే తెలిపారు. ఈ నిరసన శాంతియుతంగా, రాజ్యాంగ పరిధికి లోబడి ఉంటుందని అన్నారు. నేడు పూణెలో దేశవ్యాప్త నిరసనను ప్రారంభించి, జైపూర్, లక్నో, అమృత్ సర్, బెంగళూరు వంటి నగరాల మీదుగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లి, చివరగా జూన్ 20న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ లో సమావేశమవుతామని అన్నారు. కోటిమందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడానికి కారణమైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకు తాము వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు.ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే చర్చలు జరపడానికి బదులుగా ప్రభుత్వం సిజెపి సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తోందని మండిపడ్డారు. సిజెపి దేశానికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తోందని, ప్రభుత్వం యువతను విస్మరించలేదని అన్నారు. తమని నకిలీ అని ముద్ర వేయడానికి బదులుగా, దేశంలోని యువత ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని కేంద్రానికి సూచించారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జూన్ 6న సిజెపి నిరసన చేపట్టింది. పోటీ పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలపై జవాబుదారీ తనాన్ని కోరారు. ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ట్రాన్స్‌జెండర్‌కు చేరాలి
- టిడ్కో గృహాల్లో ప్రత్యేక కేటాయింపుల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం
- ప్రజా దర్బార్‌లో ట్రాన్స్‌జెండర్‌ల సమస్యలు విన్న ఎమ్మెల్యే డా. నెలవల విజయ



**నాయుడుపేట-సూర్య వాస్తవం:** సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించి గౌరవప్రదమైన జీవనాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సూళ్లూరు పేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. గురువారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ సోదరులు, సోదరీమణులతో ఎమ్మెల్యే ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు, అవసరాలు, సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్‌లు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ట్రాన్స్‌జెండర్‌కు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్‌లకు సొంత నివాసం కల్పించేందుకు టిడ్కో గృహాల్లో ప్రత్యేక బ్లాక్ కేటాయింపు అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సమాజంలో వారు ఆత్మగౌరవంతో జీవించేలా



అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు.

సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన గౌరవం, హక్కులు, అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్య ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, ట్రాన్స్‌జెండర్‌ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ట్రాన్స్‌జెండర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఒమన్ తీరంలో జల్ వీర్‌పై అమెరికా దాడి



**మస్కట్ -** ఒమన్ సమీపంలో భారత నౌక 'జల్ వీర్' పై దాడి జరిగింది. ఈ దాడిలో గల్లంతైన ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీ కరించారు. అయితే ఒమన్ సముద్ర మార్గంలో వెళ్తున్న భారత నౌకలపై మూడు రోజుల్లో మూడు దాడులు జరగడం గమనార్హం. ఓ వైపు భారత నౌకలపై ఎలాంటి ఆంక్షలు లేవని ఇరాన్ అంటుంటే.. మరోపక్క భారత్ హోర్ముజ్ మార్గంలో కాకుండా ఒమన్ సముద్ర తీరం నుంచి రాకపోకలు సాగిస్తోంది. అయితే భారత్ ను ఇరకాటంలో పెట్టడమే కాదు. ఇరాన్ పై బురదజల్లేలా అమెరికా దుష్ట పన్నాగం చేస్తుందన్న వాస్తవాన్ని ఎట్టకేలకు భారత్ గుర్తించింది.

### అసలేం జరిగింది..?

ఒమన్ తీరంలో వాణిజ్య నౌక 'జల్ వీర్'పై దాడి జరిగిన సమయంలో ఓడలో మొత్తం 28 మంది ప్రయాణిస్తుండగా, వారిలో 24 మంది భారతీయులు ఉన్నారు. ఈ దాడి తర్వాత ముగ్గురు భారతీయులు గల్లంతైనట్టు సమాచారం. కాగా మరో 21 మంది సురక్ష?తంగా ఉన్నట్టు ప్రకటించింది. అయితే గల్లంతైన ఆ ముగ్గురూ అమెరికా జరిపిన వైమానిక దాడిలో చనిపోయినట్టు నిర్ధారణ అయ్యింది. ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించడానికి అమెరికా చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగానే ఇది జరిగి ఉండవచ్చని బ్రిటిష్ సముద్ర భద్రతా సంస్థ ఎంబ్రాయర్ చెప్పినట్లు రాయిటర్స్ పేర్కొంది. దాడి జరిగితే ఓడ వెనుక భాగంలో కాకుండా, ముందు భాగంలో గుమిగూడాలని సిబ్బందిని గతంలోనే హెచ్చరించినట్టు తెలిపింది.

### మూడు రోజుల్లో మూడు నౌకలపై దాడులు

ఎం.టి. జల్ వీర్ నౌకపై దాడికి ముందు, గత రెండు రోజులుగా ఒమన్ తీరప్రాంతంపై దాడులు జరుగుతున్నాయని వెల్లడైంది. ఒక నౌకపై వరుసగా ఇది మూడవ దాడి. కాగా బుధవారం, సెటెబెలో ట్యాంకర్‌పై జరిగిన దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ దాడి గురించి నివేదించింది. ఈ విషయంపై మరింత సమాచారం సేకరిస్తున్నట్టు తెలిపింది.ఈ నేపథ్యంలో భారత్, అమెరికా చార్జ్ డి అఫైర్స్ జాసన్ మీక్స్‌ను విదేశాంగ మంత్రిత్వ శాఖకు పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. "ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలనీ ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం తిరిగి నెలకొనేందుకు దౌత్యపరమైన పరిష్కారం కోసం జరుగుతున్న చర్చలకు త్వరగా ముగింపు పలకాలని కోరుతున్నాం. వాణిజ్య నౌకాయానం, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునే చర్యలకూ ముగింపు పలకాలి. అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్యం వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి" అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. గురువారం కూడా షినాస్ పోర్టు సమీపంలో ఓ నౌకకు సంబంధించిన ఘటన గురించి తమకు సమాచారం అందిందని అధికారులు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విషయం యొక్క తీవ్రత దృష్ట్యా, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించేందుకు స్థానిక పరిపాలన, సంబంధిత అధికారులతో సమన్వయం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే ఈ ఘటనకు గల కారణం లేదా దాని వల్ల కలిగే ప్రభావం గురించి ఎలాంటి అధికారిక సమాచారం విడుదల కాలేదు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )